పల్లవి. ఆంధ్రావనికి వందనము, అమృత కలశకు వందనము,
సుందర ధాత్రికి వందనము, సశ్య శ్యామకు వందనము. ||ఆంధ్రా||

అనుపల్లవి. అనునయ శీల, అనుపమ శోభ, అన్నపూర్ణకు వందనము
సునిసిత జ్ఞాన, శుభ గుణ సోన, సీమాంధ్ర మాతకు వందనము. ||ఆంధ్రా||

1. రాయలేలిన బంగరు భూమి సింగారములకు వందనము, న
   న్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రగడల కన్న తల్లికి వందనము. ||ఆంధ్రా||

2. విజయవాడ, నెల్లూరు తిరుమల, సుందర సీమకు వందనము,
   విజయ, విశాఖ, కాకినాడ - సువిశాల భూమికి వందనము. ||ఆంధ్రా||

3. రవి తేజులు, అల్లూరి, రాముల, వీర మాతకు వందనము,
   వావిలాల, కాశీ, కేసరుల వనజ గర్భకు వందనము. ||ఆంధ్రా||

4. మంగళగిరి, సింహాచల క్షేత్ర, అన్నవరాలకు వందనము, త్రి
   లింగ క్షేత్ర, దుర్గామందిర, తిరుమల ధాత్రికి వందనము. ||ఆంధ్రా||

5. త్యాగరాజ, క్షేత్రయ, వేమనల మాతృమూర్తికి వందనము,
   యోగి బ్రహ్మము, అన్నమయ్యల, అమ్మకు భక్తిగ వందనము. ||ఆంధ్రా||

6. వీణామృత, మధుగాన, గమక ప్రియ, నాట్య వినోదకు వందనము,
   వాణి సుత, వైతాళిక, వీరుల వన్నెల తల్లికి, వందనము. ||ఆంధ్రా||

7. శ్రామిక, కార్మిక, హాలిక జీవుల సన్నుత సురభికి వందనము,
   విశ్వములో ప్రతి లేని ప్రగతి గల, నవ సీమాంధ్రకు వందనము.. ||ఆంధ్రా||

రమాకాంతరావు చాకలకొండ గురువారం, 03 జులై 2014

Visit: http://ramakantha.com / http://lordbalajisongs.com/